
హనుమకొండ చౌరస్తా : వేయిస్తంభాల గుడిలో..


మడికొండ : మెట్టుగుట్టపై..


వేలేరు : గట్టు మల్లన్న ఆలయంలో..

# ఆలయాల్లో ఘనంగా కార్తీక పూజలు

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 10: కార్తీక మాసం సందర్భంగా ఆదివారం నగరంలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చారిత్రక వేయిస్తంభాల గుడిలో ఉత్తిష్ఠగణపతికి 51 లీటర్ల ఆవుపాలతో పూర్ణాభిషేకం, రుద్రేశ్వరుడికి ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించినట్లు ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ తెలిపారు. అనంతరం ఆధ్యాత్మికవేత్త తాటిపెల్లి శ్రీనివాస్-రోజా రాణి దంపతుల ఆధ్వర్యంలో ఏకబిళ్వదళార్చన నిర్వహించారు. సోమవారం రుద్రేశ్వరీ-రుద్రేశ్వర కల్యాణోత్సవం నిర్వహించనున్నట్లు అర్చకులు తెలిపారు.

**మెట్టుగుట్టపై..**

మడికొండ : మడికొండలోని మెట్టుగుట్టపై శ్రీమెట్టు రామలింగేశ్వరస్వామి సేవాసమితి ఆధ్వర్యంలో సామూహిక మహన్యాసపూర్వక రుద్రాభిషేకాలు నిర్వహించారు. స్వామివారికి 108 రకాల ద్రవ్యాలతో స్నపనోత్సవం చేపట్టారు. అలాగే, సీతారామచంద్రస్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్ప మాలధారులు ఆరట్టు పూజ నిర్వహించారు. సాయంత్రం ఆకాశ దీపోత్సవం నిర్వహించి, స్వామివారిని విశేషంగా అలంకరించారు. కార్యక్రమంలో ఈవో శేషు భారతి, అర్చకులు రాగిచేడు అభిలాష్‌శర్మ, పరాశరం విష్ణువర్ధనాచార్యులు, పారుపల్లి సత్యనారాయణశర్మ పాల్గొన్నారు.

**గట్టు మల్లికార్జున స్వామి ఆలయంలో..**

వేలేరు : మల్లికుదుర్ల గట్టు మలికార్జున స్వామి ఆలయంలోస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్ గోదల రాజిరెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొని బిల్వాపత్రంతో పూజలు నిర్వహించారు. అయ్యప్ప భక్తులు భారీగా రావడంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్చకులు వినయ్‌శర్మ, మహేశ్‌శర్మ, ఆలయ సిబ్బంది, ఒగ్గు పూజారులు పాల్గొన్నారు.

## దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సమితి అధ్యక్షుడిగా దామోదర్


పల్లెపాడు దామోదర్‌కు అభినందనలు తెలుపుతున్న అనంత్‌శర్మ

నయింనగర్, డిసెంబర్ 10 : గోవా రాష్ట్రంలోని పానజీలో ప్రభుత్వ యూత్ హాస్టల్‌లో జరిగిన దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సమన్వయ సమితి సమావేశంలో అధ్యక్షుడిగా హనుమకొండకు చెందిన డాక్టర్ పల్లెపాడు దామోదర్‌ను మరోసారి ఎన్నుకున్నారు. ఈ మేరకు దామోదర్‌కు సీసీఏ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ అనంత్‌శర్మ అభినందనలు తెలిపారు. 2026 వరకు దామోదర్ ఈ పదవిలో కొనసాగనున్నారు. అనంతరం దామోదర్ మాట్లాడుతూ ప్రతి రాష్ట్రంలో టోల్‌ఫ్రీ నంబర్‌కు ఏర్పాటు చేస్తామన్నారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రీతి పాండ్య, ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి, ఉపాధ్యక్షుడు సుదర్శన్, కార్యదర్శులుగా అనిల్, రాజేందర్, సతీశ్, రమేశ్‌రెడ్డి, ప్రతినిధులు హరిబాబు, శివపార్వతి, మాధ్యుస్, భూపాల్‌సింగ్, కల్పన, రెడ్డి, హరిప్రియ, భీంరెడ్డి, కృష్ణకుమార్ పాల్గొన్నారు.


ఊరేగింపుగా వెళ్తున్న అయ్యప్ప భక్తులు

## కాజీపేటలో అయ్యప్పస్వామి ఊరేగింపు

కాజీపేట, డిసెంబర్ 10 : శ్రీహరిహర పుత్ర అయ్యప్పస్వామి 29వ మండల పూజలో భాగంగా కాజీపేటలో ఆదివారం స్వాములు, భక్తులు ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. రైల్వే జంక్షన్ సముదాయంలోని ఆలయం నుంచి స్వామిని ప్రత్యేకంగా తయారు చేయించిన రథంలో ఊరేగింపుగా మడికొండలోని మెట్టుగుట్టకు తీసుకెళ్లారు. అయ్యప్ప స్వాములు భజనలు, నృత్యాలు చేస్తూ, శరణు ఘోషతో ముందుకు సాగారు. పట్టణంలోని మహిళలు మంగళ హారతులతో స్వామికి స్వాగతం పలికి, ప్రత్యేక రథానికి నీళ్లను ఆరబోశారు. కార్యక్రమంలో అయ్యప్ప గురుస్వాములు బుర్ర జనార్దన్ గౌడ్, అరూరి సాంబయ్య, పాక శ్రీనివాస్, పాపాయ్య, పురుషోత్తం రెడ్డి, ఒర్సు యాకయ్య, కుమారస్వామి, కాంతారావు, విజయ్, శ్రీధర్, దండిగం సదానందం, ప్రభాకర్ శిల్పితో పాటు అయ్యప్పస్వాములు, అర్చకులు ఉడుతల శ్రీనివాస్ శర్మ, దేవయ్య శర్మ పాల్గొన్నారు.

## 'దళిత మహిళను హత్య చేసిన వారిని శిక్షించాలి'

కాజీపేట, డిసెంబర్ 10 : నల్లగొండ జిల్లాలో దళిత మహిళను అత్యంత దారుణంగా రాళ్లతో కొట్టి, చున్నీతో హత్యచేసిన నిందితును కఠినంగా శిక్షించాలని పట్టణ తేజోమయి మాల కుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మర్యాల కృష్ణ డిమాండ్ చేశారు. కాజీపేట బాపూజీనగర్ పోచమ్మ గుడి ఆవరణలో సంఘం ప్రధాన కార్యదర్శి బండి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన సమావేశంలో కృష్ణ మాట్లాడారు. వల్లందాసు మంజుల (35) దళిత మహిళను వాజిద్ అనే వ్యక్తి మరికొందరితో కలిసి చంపడం దారుణమన్నారు. నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. సమావేశంలో పప్పుల గోవర్ధన్, సీహెచ్ కొమ్మాలు, కొండ్ర నర్సింగరావు, కొత్త రవి, నీరటి సాయిరాజ్, రాజమౌళి, బండి రాంచందర్, వెంకటేశ్, నరసింహారావు, ఉప్పలరావు, మహేందర్, యాదగిరి, మనోహర్, రాజ్ కుమార్, వెంకటస్వామి, శ్రీకాంత్, రాజు, బలరాం, వెంకట్రావ్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అనిల్‌చందర్

## కష్టాలను ధైర్యంగా ఎదుర్కోవాలి

వరంగల్, డిసెంబర్ 10 : జీవితంలో కష్టాలను ధైర్యంగా ఎదుర్కోవాలని చైల్డ్ వెల్ఫేర్ చైర్మన్ అన్నమనేని అనిల్‌చందర్ అన్నారు. ఆదివారం బాలరక్షా కార్యాలయంలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆత్మహత్యలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆయన మాట్లాడుతూ ఆత్మహత్య ప్రయత్నం చేసిన వారిలో మానసిక ధైర్యం నింపాలన్నారు. పదేళ్లుగా ఆత్మహత్యల నివారణకు కృషి చేస్తూ ఇప్పటి వరకు 28 మందిని కాపాడిన ఆరోగ్య మిత్ర సంస్థను అభినందించారు. సదస్సుకు వచ్చిన వారితో ఆత్మహత్య చేసుకోమని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో బాలల సంక్షేమ సమితి సభ్యులు కజాంపురం దామోదర్, డాక్టర్ పరికి సుధాకర్, సైకాలజిస్ట్ డాక్టర్ పరికిపండ్ల అశోక్, ఆరోగ్య మిత్ర ప్రతినిధి సహజ, చైల్డ్‌లైన్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీకమాస వనభోజనాలు


ఐనవోలు: కార్తీక మాసం వన భోజనాల్లో సందడి చేస్తున్న ప్రవాసరెడ్డి పేరెంట్స్ అసోసియేషన్ సభ్యులు

ఐనవోలు, డిసెంబర్ 10 : కార్తీక మాసం సందర్భంగా మండలంలోని ఉడుతగూడెం శివారు పోలెపల్లి రాజిరెడ్డి మామిడితోటలోని రిసార్ట్స్‌లో ప్రవాసి రెడ్డి పేరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివాడం కార్తీక మాస వనభోజనాలు నిర్వహించారు. 150 కుటుంబాలు పాల్గొని ఆట-పాటలతో సందడి చేశాయి. అసోసియేషన్ అధ్యక్షుడు అంజివర్ధన్‌రెడ్డి, వెంకటరంగారెడ్డి, వీరారెడ్డి, ప్రసాద్‌రెడ్డి, ఉషాదేవి, శేఖర్‌రెడ్డి, పద్మకనకారెడ్డి, సతీశ్‌రెడ్డి, రిసార్ట్ ఓనర్ పోలెపల్లి రాజిరెడ్డి పాల్గొన్నారు.

**వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో**

న్యూశాయంపేట : హంటర్‌రోడ్డులోని వెలమ సంక్షేమ సంఘం భవన ప్రాంగణంలో కార్తీక మాస వనభోజనాల మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెలమ సంక్షేమ సంఘం ప్రతినిధులు ముందుగా జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మహిళలు తులసి, ఉసిరి మొక్కలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కోలాటం, క్విజ్ తదితర ఆటపాటలతో సందడి చేశారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వెలమ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పేరాల మధుసూదన్ రావు, బాధ్యులు కాకులమర్రి ప్రవీణ్‌కుమార్, గుజ్జ ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.


న్యూశాయంపేట : పూజలు చేస్తున్న వెలమ సంఘం మహిళలు

## నేడు బల్దియాలో గ్రీవెన్స్

వరంగల్, డిసెంబర్ 10 : వరంగల్ మహానగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ నిర్వహించనున్నట్లు కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా ఒక ప్రకటనలో తెలిపారు. శాసనసభ ఎన్నికల ప్రక్రియ ముగిసిన నేపథ్యంలో యథావిధిగా గ్రీవెన్స్‌ను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్పొరేషన్ కౌన్సిల్ హాల్‌లో నిర్వహించే గ్రీవెన్స్‌ను నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రీవెన్స్‌కు అధికారులు సకాలంలో హాజరుకావాలని ఆదేశించారు.

## మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిసిన ఆటోడ్రైవర్స్ యూనియన్ నాయకులు


కేటీఆర్‌తో ఆటోడ్రైవర్స్ యూనియన్ నాయకులు

కాశీబుగ్గ, డిసెంబర్10 : బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ శాఖ మాజీ మంత్రి కేటీ రామారావును ఆదివారం హైదరాబాద్‌లో మన తెలంగాణ ఆటోడ్రైవర్స్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఈసంపెల్లి సంజీవ ఆధ్వర్యంలో పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో ఆటో డ్రైవర్ల పరిస్థితి దీనంగా మారిందని ఆయన దృష్టికి తీసుకుపోయారు. అనంతరం మాజీ సీఎం కేసీఆర్‌ను పరామర్శించారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు మడికొండ బాబు, మంద శ్రీధర్‌రెడ్డి, కళకోట్ల జయరామ్, చీకటి కుమార్, బొల్లం సంజీవ పాల్గొన్నారు.

## మిడిదొడ్డి శ్రీధర్‌కు నివాళి


శ్రీధర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి

వరంగల్, డిసెంబర్ 10 : మలిదశ తెలంగాణ ఉద్యమంలో అమరుడైన వడ్డేపల్లికి చెందిన మిడిదొడ్డి శ్రీధర్ 10వ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, రైతు రుణ విముక్తి కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శ్రీధర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో భాగంగాకాజీపేట వద్ద జరిగిన రైల్‌రోకోలో మిడిదొడ్డి శ్రీధర్ గాయాలపాలై, ఆ తర్వాత ఆరోగ్యం క్షీణించి మరణించారన్నారు. ఉద్యమంలో ఆయన సేవలు మరువలేనివని కొనియాడారు. కార్యక్రమంలో మిడిదొడ్డి శ్రీధర్ సతీమణి, మాజీ కార్పొరేటర్ మిడిదొడ్డి స్వప్న, కుమారుడు శివకృష్ణ, కూతురు శ్రీవిద్య, కార్పొరేటర్ ఎలకంటి రాములు, మాజీ కార్పొరేటర్లు మాధవీరెడ్డి, జోరిక రమేశ్, బీఆర్‌ఎస్ నాయకులు జనార్దన్ గౌడ్, శ్రీనివాస్, రాజు, కటకం సాంబయ్య, వెంకన్న, ప్రవీణ్, ప్రసాద్, సంపత్‌కుమార్, కిరణ్ పాల్గొన్నారు.

## దివ్యాంగురాలికి వీల్‌చైర్ అందజేత


దివ్యాంగురాలికి వీల్‌చైర్ అందజేస్తున్న మున్సిపల్ వైస్‌చైర్మన్ ఎలేందర్‌రెడ్డి

వర్ధన్నపేట, డిసెంబర్ 10 : మండల కేంద్రంలో దివ్యాంగురాలికి మున్సిపల్ వైస్‌చైర్మన్ ఎలేందర్‌రెడ్డి ఆదివారం వీల్‌చైర్ అందజేశారు. పట్టణంలోని 11వ వార్డుకు చెందిన దివ్యాంగురాలు తంగెళ్లపల్లి రజితకు వీల్ చైర్ కొనుగోలు చేసే ఆర్థిక స్తోమత లేక పోవడంతో ఇబ్బందులు పడుతోంది. విషయం తెలుసుకున్న ఎలేందర్‌రెడ్డి తన సొంత ఖర్చులతో వీల్‌చైర్ కొనుగోలు చేసి రజితకు అందజేశారు. కార్యక్రమంలో అల్లమనేని మోహన్‌రావు, మాడిశెట్టి లక్ష్మణ్, సిలువేరు రాజు, తోట శ్రీనివాస్, పులి సత్యనారాయణ, వెంకన్న, రమేశ్, వీరేందర్, మల్లికార్జున్, సోహెల్, సంతోష్ పాల్గొన్నారు.

## ఎర్రగట్టు గుట్టలో గుండె వైద్య శిబిరం


రోగులకు పరీక్షలు చేస్తున్న వైద్యులు

హసన్‌పర్తి, డిసెంబర్ 10 : మండల కేంద్రంలోని ఎర్రగట్టు వెంకటేశ్వరస్వామి ఆలయ కార్యాలయంలో గుండె వైద్యనిపుణులు డాక్టర్ మేఘనా ముడిదే ఆధ్వర్యంలో భగీరథ్ కార్డియాక్ కేర్ సెంటర్ సౌజన్యంతో ఆదివారం వైద్య శిబిరం నిర్వహించారు. 50 మందికి గుండె పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, శీలం పృథ్వీరాజ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.